# నియామకాలు - నవంబర్ 2022 by www.telugueducation.in

**ఎన్నికల కమిషనర్ అరుణ్ గోయల్ బాధ్యతల స్వీకరణ**

కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్గా పంజాబ్ కేడర్కు చెందిన మాజీ ఐఏఎస్ అధికారి అరుణ్ గోయల్ బాధ్యతలు స్వీకరించారు. దీంతో ఎన్నికల ప్రధాన కమిషనర్ రాజీవ్ కుమార్, ఎన్నికల కమిషనర్ అనూప్ చంద్ర పాండేలతో కూడిన కమిషన్లో మూడో స్థానాన్ని ఆయన భర్తీ చేసినట్టయింది. ఈ ఏడాది డిసెంబరు 31తో గోయల్ పదవీ కాలం ముగుస్తుంది

**నీతి ఆయోగ్ సభ్యుడిగా అర్వింద్ విర్మాని**

నీతి ఆయోగ్ పూర్తిస్థాయి సభ్యుడిగా ఫౌండేషన్ ఫర్ ఎకనమిక్ గ్రోత్ అండ్ వెల్ఫేర్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు అర్వింద్ విర్మాని నియమితులయ్యారు. ఈ మేరకు కేబినెట్ సెక్రటేరియట్ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రధానమంత్రి ఆమోదంతో ఈ నియామకం చేపట్టినట్లు పేర్కొంది. ప్రస్తుతం ఆ సంస్థలో సభ్యులుగా వీకే సారస్వత్, ప్రొఫెసర్ రమేష్ చంద్, వీకే పాల్ ఉన్నారు. విర్మాని నియామకంతో ఆ సంఖ్య నాలుగుకు చేరింది. ఈయన 2009లో ఐఎంఎఫ్లో భారత ప్రతినిధిగా నియమితులయ్యారు. 2012 చివరి వరకు ఆ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్గా పనిచేశారు. అంతకుముందు కేంద్ర ప్రభుత్వ ముఖ్య ఆర్థిక సలహాదారుగా వ్యవహరించారు

Narendra Modi, Chairperson

Suman Bery, Vice Chairperson

Parameswaran Iyer, CEO

**ప్రసారభారతి సీఈవోగా గౌరవ్ ద్వివేది**

ఛత్తీస్గఢ్ క్యాడర్కు చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారి గౌరవ్ ద్వివేది ప్రసారభారతి ముఖ్య కార్యనిర్వహణాధికారి (సీఈవో)గా నియమితులయ్యారు. 1995 బ్యాచ్కు చెందిన ఆయన ఈ పదవిలో ఐదేళ్ల పాటు కొనసాగుతారు. ఇన్చార్జిగా వ్యవహరిస్తున్న దూరదర్శన్ డైరెక్టర్ జనరల్ మయాంక్ అగర్వాల్ స్థానంలో గౌరవ్ ద్వివేది నియమితులయ్యారు.

**Founded**: 23 November 1997, New Delhi

**Headquarters**: New Delhi

### సీటీఆర్ఐ డైరెక్టరుగా శేషుమాధవ్

రాజేంద్రనగర్లోని భారత వరి పరిశోధన సంస్థ (ఐఐఆర్ఆర్)లో ప్రధాన శాస్త్రవేత్తగా పనిచేస్తున్న డాక్టర్ మాగంటి శేషుమాధవ్ ఏపీలో రాజమహేంద్రవరంలోని కేంద్ర పొగాకు పరిశోధన సంస్థ (సీటీఆర్ఐ) డైరెక్టరుగా నియమితులయ్యారు. ఈ మేరకు భారత వ్యవసాయ పరిశోధన మండలి (ఐసీఏఆర్) తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది.

### కెనరా బ్యాంకు ఎండీ, సీఈఓగా కలిదిండి సత్యనారాయణ రాజు

కెనరా బ్యాంకు నూతన మేనేజింగ్ డైరెక్టర్ (ఎండీ), ముఖ్య కార్యనిర్వహణాధికారి (సీఈఓ)గా కలిదిండి సత్యనారాయణ రాజు ఎంపికయ్యారు. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక శాఖకు చెందిన ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇన్స్టిట్యూషన్స్ బ్యూరో సత్యనారాయణ రాజు నియామకాన్ని ఖరారు చేసింది. పదవీ బాధ్యతలు చేపట్టిన తేదీ నుంచి మూడేళ్లు లేదా ఆయనకు 60 ఏళ్ల వయస్సు వచ్చే వరకు ఈ పదవిలో ఉంటారు. కెనరా బ్యాంకు ప్రస్తుత ఎండీ, సీఈఓ ఎల్.వి.ప్రభాకర్ వచ్చే నెలాఖరుకు పదవీ విరమణ చేస్తున్నారు. ఆయన స్థానంలో కె.సత్యనారాయణ రాజు బాధ్యతలు చేపడతారు.

**Headquarters**: Bengaluru

**CEO**: Lingam Venkat Prabhakar (1 Feb 2020–31 Dec 2022)

**Founder**: Ammembal Subba Rao Pai

**Founded**: 1 July 1906

### లా కమిషన్ ఛైర్పర్సన్గా రీతూ రాజ్ అవస్థి బాధ్యతల స్వీకరణ

లా కమిషన్ ఛైర్పర్సన్గా కర్ణాటక హైకోర్టు రిటైర్డ్ చీఫ్ జస్టిస్ రీతూ రాజ్ అవస్థి బాధ్యతలు చేపట్టారు. హిజాబ్పై ఇటీవల తీర్పు వెలువరించిన బెంచ్కు రీతూ రాజ్ అవస్థి నేతృత్వం వహించారు. ప్రస్తుత లా కమిషన్ను 2020 ఫిబ్రవరి ఒకటో తేదీన ఏర్పాటు చేశారు. జస్టిస్ కె.టి.శంకరన్, ప్రొఫెసర్ ఆనంద్ పలీవాల్, ప్రొఫెసర్ డి.పి.వర్మ, ప్రొఫెసర్ రాకా ఆర్య, ఎం.కరుణానిధిలు ఇందులో సభ్యులు.

### యూబీఐ నాన్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్గా శ్రీనివాసన్ వరదరాజన్

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (యూబీఐ) నాన్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్గా శ్రీనివాసన్ వరదరాజన్ను మూడేళ్ల కాలానికి నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

**Headquarters**: Mumbai

**Number of employees**: 75,201 (FY22)

**CEO**: A. Manimekhalai (3 Jun 2022–)

**Founded**: 11 November 1919, Mumbai

**ద.మ.రైల్వే జీఎంగా అరుణ్కుమార్ జైన్**

కేంద్ర ప్రభుత్వం దక్షిణ మధ్య (ద.మ.) రైల్వేకు పూర్తిస్థాయి జనరల్ మేనేజరు (జీఎం)ను నియమించింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వ కేబినెట్ నియామకాల కమిటీ ఉత్తర్వులు జారీ చేసింది. ఇండియన్ రైల్వే సర్వీస్ ఆఫ్ సిగ్నల్ ఇంజినీర్స్ (ఐఆర్ఎస్ఎస్ఈ) 1986 బ్యాచ్కు చెందిన జైన్ ఏప్రిల్ 1 నుంచి ద.మ.రైల్వే జోన్ ఇంఛార్జి జీఎంగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. జైన్ జీఎంగా బాధ్యతలు స్వీకరించారు.

**Founded**: 2 October 1966, Andhra Pradesh

**Headquarters**: Rail Nilayam, Secunderabad

**Jurisdiction**: Andhra Pradesh, Maharashtra, Karnataka, Madhya Pradesh, Tamil Nadu

**బీపీసీఎల్ తాత్కాలిక సీఎండీగా రామకృష్ణ గుప్తా**

భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బీపీసీఎల్) తాత్కాలిక ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ (సీఎండీ)గా రామకృష్ణ గుప్తాను ప్రభుత్వం నియమించింది. ప్రస్తుతం డైరెక్టర్ (ఫైనాన్స్)గా ఆయన ఉన్నారు. అక్టోబరు 31న అరుణ్ కుమార్ సింగ్ పదవీ విరమణ చేయడంతో, బీపీసీఎల్ సీఎండీ పదవి ఖాళీ అయ్యింది. ఆయన స్థానంలో తాత్కాలికంగా గుప్తా బాధ్యతలు నిర్వర్తించనున్నారు.

**AICTE ఛైర్మన్గా టీజీ సీతారామ్ నియామకం**

ఐఐటీ – గువాహటి డైరెక్టర్ టి.జి.సీతారామ్ అఖిల భారత సాంకేతిక విద్యా మండలి (ఏఐసీటీఈ) ఛైర్మన్గా నియమితులయ్యారు. మూడేళ్ల పాటు ఆయన ఈ పదవిలో కొనసాగుతారు. కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఈ మేరకు వెల్లడించింది. ప్రస్తుతం ఏఐసీటీఈ తాత్కాలిక ఇన్చార్జిగా యూజీసీ ఛైర్మన్ జగదీశ్ కుమార్ ఉన్నారు.

**Founded**: November 1945

**Headquarters**: New Delhi

For free Online Tests Visit : www.telugueducation.in